శంషాబాద్‌లో 171 కేసులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 28: శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 171 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సుంకం చెల్లించని మద్యం(ఎన్‌డీపీఎల్) కేసులు 21, దీంతోపాటు గంజాయి నార్కోటిక్(ఎన్‌డీపీఎస్) డ్రగ్స్ కేసులు 36 నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో 114 మందిపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలకు డ్రగ్స్, సుంకం చెల్లించని మద్యాన్ని వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు కఠిన చర్యలు ఉంటాయన్నారు. డిసెంబర్ 31వ తేదీన వేడుకలకు చేసుకునేందుకు ఫంక్షన్‌హాల్స్, కన్వెన్షన్ హాల్స్, ఫాంహౌజ్‌లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. లేనిచో చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

3 లక్షల మద్యం పట్టివేత

సిటీబ్యూరో, డిసెంబర్ 28(నమస్తే తెలంగాణ): గోవా, చెన్నై నుంచి నగరానికి తరలిస్తున్న రూ.3లక్షల విలువ చేసే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని అబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో నగరానికి చెందిన ఫైజల్, ఆదిల్‌ను అరెస్టు చేయగా.. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. చెన్నైకి చెందిన సంతోష్ నగరంలోని ఫైజల్, ఆదిల్‌లకు తక్కువ ధరకు సరఫరా చేస్తుండగా.. వారు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సతీశ్ వద్ద నుంచి ఫైజల్, ఆదిల్‌లు పెద్దఎత్తున ఎన్‌డీపీఎల్ మద్యం కొనుగోలు చేసి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తుంటారు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు షేక్‌పేటలోని ఆదిల్, ఫైజల్ నివాసాలపై దాడులు జరిపి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.లక్ష విలువైన 18మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ లక్ష్యం

- నిందితులకు శిక్ష పడేలా మరింత పకడ్బందీగా దర్యాప్తు
- గతేడాది కంటే 29% పెరిగిన ఎన్డీపీఎస్ కేసులు
- రూ.48.53 కోట్ల విలువైన డ్రగ్స్ దహనం
- 2.07 % పెరిగిన గుడుంబా తయారీ కేసులు
- భారీగా తగ్గిన ఎన్‌డీపీఎల్ కేసులు
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వార్షిక సమావేశంలో ఈడీ కమలాసన్‌రెడ్డి

అబ్కారీ శాఖ వార్షిక సమావేశంలో వార్షిక నివేదికను విడుదల చేస్తున్న జాయింట్ కమిషనర్లు కేపజీ.శాస్త్రి, ఖురేషీ, ఎస్‌టీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి, ఈఎస్‌లు ప్రదీప్‌రావు, నంద్యాల అంజిరెడ్డి

సిటీబ్యూరో, డిసెంబర్ 28(నమస్తే తెలంగాణ): డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే తమ ముఖ్య లక్ష్యమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అన్నారు. శనివారం నాంపల్లి, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని గాంధీ సెంటనరీ హాల్లో ఏర్పాటు చేసిన అబ్కారీ శాఖ వార్షిక సమావేశంలో జాయింట్ కమిషనర్లు కే.ఏ.బీ.శాస్త్రి, ఖురేషీ, ఎస్‌టీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి, ఈఎస్‌లు ప్రదీప్‌రావు, నంద్యాల అంజిరెడ్డిలతో కలిసి ఎక్సైజ్ వార్షిక నివేదికను విడుదల చేశారు. అనంతరం ఈడీ కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధానిపై ప్రత్యేక దృష్టిసారించామని, ఇందులో భాగంగా ఇప్పటికే 'ఆపరేషన్ ధూల్‌పేట'ను ఈ సంవత్సరం జూలైలో ప్రారంభించామన్నారు. దాని ద్వారా ధూల్‌పేట ప్రాంతంలో గంజాయిపై ఉక్కుపాదం మోపి, దాదాపు 95శాతం వరకు గంజాయి విక్రయాలను నిర్మూలించగలిగామన్నారు. ఇదే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్, గుడుంబా, డ్యూటీ ఫ్రీ లిక్కర్‌తోపాటు ఇతర అన్ని రకాల అబ్కారీ నేరాలను నియంత్రించేందుకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యంగా ఎన్‌డీపీఎస్‌తోపాటు ఇతర అన్ని రకాల అబ్కారీ నేరాల కేసులకు సంబంధించి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్‌డీపీఎస్‌తోపాటు ఇతర అబ్కారీ నేరాల్లో నిందితుల కన్విక్షన్ రేటు కేవలం 2.5 శాతంగా ఉందని, దీని వల్ల నిందితులు మళ్లీ మళ్లీ నేరాలకు పాల్పడే అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అందుకని అబ్కారీ నేరాల్లో దర్యాప్తును పకడ్బందీగా జరిపి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నామని, కేసు వీగిపోకుండా పటిష్టమైన దర్యాప్తుపై ఇప్పటికే అబ్కారీ అధికారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.

2.07% పెరిగిన గుడుంబా తయారీ కేసులు

గుడుంబా తయారీ కేసులు 2.07శాతం పెరిగినట్లు ఈడీ వివరించారు. 2023లో 20,803 ఐడీ తయారీ కేసులు నమోదుకాగా, 11,713 మంది నిందితులను అరెస్టు చేసి, 1,30,696 లీటర్ల ఐడీతోపాటు 1,807 వాహనాలను సీజ్ చేయగా, 2024లో 21,234 కేసులు నమోదు చేసి, 12,727మందిని అరెస్టు చేసినట్లు వివరించారు. ఈ కేసుల్లో 1,04,730ఐడీ లిక్కర్‌తోపాటు 2173 వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు వివరించారు.

తగ్గిన ఎన్‌డీపీఎల్ కేసులు

నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులు గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది భారీగా తగ్గినట్లు ఈడీ వెల్లడించారు. 2023లో 1,908 ఏడీపీల్ కేసులు నమోదవగా, 990 మంది నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 29,561లీటర్ల ఇతర రాష్ట్రాలకు చెందిన ఎన్‌డీపీఎల్ మద్యంతోపాటు 149వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. 2024లో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా కారణంగా ఈ కేసులు 800కు పడిపోయాయని, 10,613లీటర్ల ఎన్‌డీపీఎల్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకుని 430మందిని అరెస్టు చేసి, 71వాహనాలను సీజ్ చేసినట్లు ఈడీ వివరించారు.

29.17శాతం పెరిగిన డ్రగ్స్ కేసులు

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించిన ఎన్‌డీపీఎస్ కేసుల సంఖ్య గత సంవత్సరంతో పోల్చితే 29.17శాతం పెరిగినట్లు ఈడీ తెలిపారు. అయితే పెరుగుతున్న కేసులపై అదే స్థాయిలో ఉక్కుపాదం మోపుతున్నామని, ఈ క్రమంలోనే 2023లో 874ఎన్‌డీపీఎస్ కేసులు నమోదవ్వగా 1218 మందిని అరెస్టు చేసి, 6354.56 కిలోల గంజాయి, 38.25కిలోల ఆల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 2024లో 1118ఎన్‌డీపీఎస్ కేసులు నమోదవ్వగా, 1991మంది నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి 6330కిలోల గంజాయి, 302 2కిలోల ఆల్ప్రాజోలంను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు వివరించారు. అంతేకాకుండా ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 48.53కోట్ల విలువ చేసే 20,904కిలోల గంజాయి, ఎండీఎంఏ, ఆల్ప్రాజోలం, కొకైన్, ఓపియం తదితర డ్రగ్స్‌ను దహనం చేసినట్లు ఈడీ కమలాసన్‌రెడ్డి వెల్లడించారు. డ్రగ్స్ కేసుల్లో గత సంవత్సరం 14 మంది నిందితులకు శిక్ష పడగా 2024లో 26 మందికి శిక్ష పడినట్లు తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో కన్విక్షన్ రేటు మరింత పెరిగేలా కేసుల దర్యాప్తులో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఈడీ వెల్లడించారు.

'ఆపరేషన్ ధూల్‌పేట'

రాష్ట్రంలో ఎక్కడ గంజాయి లభించినా దాని మూలాలు ధూల్‌పేటలో తేలుతున్నందున ఆ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఈడీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం జూలై 16న 'ఆపరేషన్ ధూల్‌పేట్' పేరుతో గంజాయిని పూర్తిగా రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభించామని, ఇందులో భాగంగా ధూల్‌పేటతో పాటు దానికి సమాంతరంగా ఉన్న నానక్‌రామ్‌గూడ, కూకట్‌పల్లి తదితర ప్రాంతాలపై కూడా నిఘా పెట్టి, నిరంతరం దాడులు జరుపుతూ గంజాయి విక్రయదారులే కాకుండా వినియోగదారులు, సరఫరాదారులపై కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ధూల్‌పేటలో ప్రధాన గంజాయి వ్యాపారులైన 15కుటుంబాలను అరెస్టు చేశామని, దీంతో ధూల్‌పేట ప్రాంతంలో గంజాయి విక్రయాలను దాదాపు 95 శాతం నియంత్రించగలిగామన్నారు. 100శాతం ఫలితాలు వచ్చేవరకు ఆపరేషన్ ధూల్‌పేట కొనసాగుతుందని ఈడీ తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలపై ప్రత్యేక నిఘా

జీహెచ్‌ఎంసీ పరిధిలో జరగనున్న నూతన సంవత్సర వేడుకలపై ప్రత్యేక నిఘా పెట్టామని ఈడీ వెల్లడించారు. 40 ప్రత్యేక బృందాలను దింపామని, అందులో 17 బృందాలు పోలీసులు, టీజీన్యాబ్, అబ్కారీ సిబ్బంది కలిసి ఉంటాయని, మిగిలిన బృందాల్లో అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌టీఎఫ్, డీటీఎఫ్ తదితర బృందాలు ప్రతినిత్యం పర్యవేక్షిస్తుంటాయన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ ప్రత్యేక బృందాలను పర్యవేక్షిస్తామని, ప్రతి గంటకు ఈ బృందాలు నివేదికలు సమర్పిస్తుంటాయన్నారు.

నాపై అసత్య ప్రచారం చేస్తే చర్యలు

ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి,డిసెంబర్ 28: తమ వద్దకు వచ్చిన వారందరికీ సాయం చేస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఎమ్మెల్యే అనుచరులమంటూ కొందరూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు సోషల్ మీడియాలో కొందరూ గిట్టని వారు అసత్య ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు. శనివారం సాయంత్రం గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసినందుకే తనను రెండోసారి కూడా ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని తెలిపారు. ప్రతి నిత్యం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నామని తెలిపారు. ఎంతో మందికి ఆర్థికంగా సాయం అందిస్తున్నామని వివరించారు. ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న తనపై కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నా పేరు చెప్పి ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసినా వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పంజాగుట్ట పోలీసులపై చర్యలు తీసుకోవాలి

నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

ఖైరతాబాద్, డిసెంబర్ 28: నిమ్స్ కార్మికుడు లింగయ్యను సెక్యూరిటీ అధికారి ఇచ్చిన ఫిర్యాదుతో ఎలాంటి విచారణ జరుపకుండా చితకబాదిన పంజాగుట్ట పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్ డిమాండ్ చేశారు. శనివారం నిమ్స్ ప్రాంగణంలో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగారు గొలుసు దొంగతనం జరిగిందని రోగి ఫిర్యాదు చేసిన క్రమంలో ఆన్ డ్యూటీలో ఉన్న లింగయ్య ఆ విషయాన్ని సెక్యూరిటీ అధికారులు డైరెక్టర్, సూపరింటెండెంట్, ఆర్‌ఎంవోల దృష్టికి తీసుకురావాలని, ఏకపక్షంగా ఫిర్యాదు చేయడం విచారకరమన్నారు. బాధ్యులైన సెక్యూరిటీ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. చేయని తప్పుకు శిక్ష అనుభవించిన లింగయ్యకు రూ.5లక్షల నష్టపరిహారం అందించాలని, ఆయన పూర్తిగా కోలుకునేంత వరకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు, సహాయ కార్యదర్శి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ సెక్యూరిటీ ఆఫీసర్ రామారావుకు మెమో..ఇద్దరు సిబ్బంది డిస్మిస్

నిమ్స్ కార్మికుడు లింగయ్యపై తప్పుడు ఫిర్యాదుతోపాటు పోలీసులు చితక బాధడాన్ని యాజమాన్యం సీరియస్‌గా తీసుకున్నది. ప్రధాన కారకుడైన సెక్యూరిటీ ఆఫీసర్ రామారావుకు మెమో జారీ చేసినట్లు డైరెక్టర్ తెలిపారు. అలాగే అతడికి సహకరించిన ఇద్దరు సిబ్బందిని విధుల నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు.

డాక్టర్ పేరు చెప్పి వసూళ్లు.. నిందితుడు అరెస్ట్

నిందితుడు భార్గవ్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28: తాను ఓ ప్రముఖ న్యూరోసర్జన్ స్నేహితుడినని, మీ ఆసుపత్రికి ఓ పేషంట్‌ను పంపిస్తున్నానని మాయ మాటలు చెప్పి అంబులెన్స్‌కు డబ్బులు చెల్లించాలంటూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న ఓ నిందితుడిని పేట్ బషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఎస్ఐ ప్రవీన్ కుమార్ వెల్లడించారు. ఈనెల 23వ తేదీన కొంపల్లిలోని గౌతమ్ న్యూరో ఆస్పత్రి వైద్యుడు డా.శశీధర్‌గౌడ్ తమకు ఫిర్యాదు చేశారని, ఈ ఫిర్యాదులో గుర్తు తెలియని వ్యక్తి ప్రముఖ న్యూరోసర్జన్ పేరు వాడుకొని 'తాను కొంపల్లిలోని గౌతమ్ న్యూరో ఆస్పత్రికి ఓ పేషంట్‌ను పంపిస్తానని' చెప్పాడు. అయితే అంబులెన్స్‌కు డబ్బులు ఇచ్చేందుకు తన వద్ద ఫోన్‌పేలో లిమిట్ అయిపోయిందని, ఆస్పత్రికి వచ్చాక ఇస్తామని చెప్పడంతో రూ.5వేలు ఫోన్‌పే ద్వారా పంపించాడు. దీంతో ఆలస్యమైనా ఆస్పత్రికి అంబులెన్స్ ఇంకా రాలేదని ఫోన్ చేయడంతో అసభ్యపదజాలంతో దుర్భాషలాడుతూ ఫోన్ కట్ చేశాడు. తిరిగి ఎంత చేసినా ఫోన్ ఎత్తకపోవడంతో బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడి వివరాలను తెలుసుకొని ఏపీలోని గుంటూరు జిల్లా కాకమాను గరికపాడు ప్రాంతానికి చెందిన గుర్రం భార్గవ్‌గా గుర్తించి బాపట్లలో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-337706

TOURS & TRAVELS

★SKVM టూర్స్: 5 మార్చి శ్రీలంక; 20 మార్చి నేపాల్ ముక్తినాథ్, పశుపతినాథ్ 11 రోజులు; 01 ఏప్రిల్ కాశీ, అయోధ్య, ప్రయాగ 3, 5, 9 రోజులు. Ph: 7032000178. NT-338987

మెషినరీ రెంట్ / సేల్

★వెల్లుల్లి పొట్టు తీసే మెషినరీ అద్దెకు లేదా అమ్మబడును. Peeled Garlic Machinery Rent or Sale. Contact: 9396325247. NT-337765

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

PLOT FOR SALE

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% Bank Loans. Ph. 98668 63345. NT-326625

PLOT FOR SALE

★450 Square Yards, 45 Lakhs 45 Months Monthly (1) Lakh (0)% Interest, (0)% Down Payment, DTCP & RERA Approved Final Layout @ Shadnagar. 9949695027. NT-326927

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326615

★Patancheru Farm Plots & Shadnagar, Maheswaram, Kollur, Patancheru & Sarafarapalli. HMDA & DTCP Layout with LP Nos Plots Sale. Ph: 8639235411 NT-326923

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

★గరికపాడు గ్రామంలో (APCRDA West Zone) 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. వెంచర్లకు అనువైనది. NH-65కు 900 మీటర్లు. ఎకరం: Rs. 75 లక్షలు. 9908271237. NT-338989

FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2 & 3 BHK, 1000-1550 Sft. @ 5500 per Sft. Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-326916

★మాసబ్ ట్యాంక్, సరోజినీదేవి కంటి ఆసుపత్రి దగ్గరలో కొత్త కన్‌స్ట్రక్షన్, గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. లోన్ వస్తుంది. Ph: 8919836685. NT-326924

WANTED

★మెహిదీపట్నం-అత్తాపూర్ రోడ్‌లో జ్యోతినగర్ నందు ఇంటిపని మరియు వంటపని చేయుటకు ఆడమనిషి వెంటనే కావలెను మరియు డ్రైవర్ కూడా కావలెను. మంచి జీతం. Ph: 9885890222 / 8008885795. NT-327123

★Supply Boys (P/F Time) Wanted for Medical Distributors @ KPHB Colony. Quali: Inter / Degree, preferably staying around Kukatpally. 9949182228. NT-338990

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663. NT-338986-All

WANTED DRIVERS

★ప్రైవేట్ అంబులెన్స్ నడుపుటకు డ్రైవర్లు కావలెను. లోకల్ మరియు అన్ని రాష్ట్రాలు. జీతం మరియు కమీషన్ ఇవ్వబడును. సంప్ర: 7447448108. NT-337714

DTP ఆపరేటర్లు కావలెను

★క్వార్క్, ఫొటోషాప్‌తో తెలుగు DTP చేయుటకు ఫుల్ టైం/ పార్ట్ టైం, ఆసక్తికరమైన జీతం. Contact: 9848997085. NT-MBNR

PLOT FOR SALE

PROPERTY LOANS BAZAAR
91330 99319
81439 14147

CHANGE OF NAME

★I, BHALLAMUDI VENKATA SRINIVASA MURTY, R/o. Plot No. 91, Pragathi Nagar, Sainathpuram, Secunderabad-500 062. Declared that My Name i.e., "BHALLAMUDI VENKATA SRINIVASA MURTY" and "BHALLAMUDI VENKATA SRINIVASA MURTHY" is one and the same person. NT-36625

★I, VALIKE YADAGIRI, S/o. Valike Pochaiah & Mother: VALIKE PADMA and My Wife VALIKE ANURADHA, R/o. 1-8-518/K5, GF-4, NBT Nagar, Patigadda, Begumpet, Secunderabad, TS. have Changed Name from (Old Names) VELKYA YADAGIRI, S/o. Velkya Pochaiah, Mother Name: VELKYA PADMAMMA and Wife Name: VELKYA ANURADHA to (New Names) VALIKE YADAGIRI, S/o. Valike Pochaiah & Mother: VALIKE PADMA and Wife: VALIKE ANURADHA for all purpose. NT-326629

★I, S.RAJENDRA RAO, S/o. Late Kameshwar Sharma, R/o. Flat No. 8127, Janapriya Apartment, Meerpet R.R. Dist., T.S-500 097, has Changed My Name as S.CHAKRI RAO. NT-327140

★I, SAINI DIVYA SREE, Resident of H.No. 4-1/490, Srinivas Nagar Colony, Ismailkhanguda, Dist: Medchal-Malkajgiri, Pin: 501 301, Telangana, India. I have Changed My Name from SAINI DIVYA SREE to DIVYA SREE VELMULA, W/o. Ragarsha Velmula. NT-337767

LOST

★I, Dr. A.RAMACHANDRA REDDY, S/o. Late Sri A.Gopal Reddy, R/o. No. 118, Legend Chimes, Kokapet, RR Dist. Lost Original Sale Deed Doc. No. 2374/2000, Dt. 28-07-2000, Registered at SRO Hyd., (2) Original AGPA Doc. No. 1389/2003, Dt. 03-05-2003, (3) Original Sale Deed Doc. No. 3803/2005, Dt. 23-11-2005, (4) Registered GPA Doc. No. 295/IV/2011, Dt. 16-12-2011. All Registered at SRO Chikkadpally on 25/11/2024 at Kokapet area at Xerox Centre. Finder Ph: 9581977977. NT-337768

★B.N.SAI KUMAR, S/o. B.Narayana, H.No. 12-14-194, Vinobanagar, Lalapet, Sec-Bad-500 017. Lost My 10th Marks Original Memo Roll No: 0053517, while taking Xerox at Shop in Lalapet. If found, Call: 7207847737. NT-326929

★I, ANEES SULTANA, W/o. Ahmed Naseer UL Huda, Occupation: Housewife, Resident of House No. 3-91/4, Sri Satya Nagar Colony, Near Quthbullapur Mandal Office, Gandimysamma X Road, Ranga Reddy District, Telangana State. That I have Lost My Original Sale Deed Document No. 18473 of 2006, 2) Document No. 5581 of 2007, which was Registered in My Name and its Original Link Document vide No. 3413 of 1986, while I was shopping at Dundigal Gandimysamma on 11-12-2024. If anybody find, please inform me on Cell No. 9885567122. NT-337717

★I, KANKATALA ROOPAVATHI, W/o. Nagaraju, R/o. H.No. 3-19/2, Lankapalem, Yelamanchili (M), Gumparru, West Godavari, AP-534 266. That I Lost My Original Passport bearing No: P9984294 on 02/07/2024 at RGIA Airport Area. If any found, please Call: 9866598724. NT-327140

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST Inclusive) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

ఎడిటోరియల్ : 9182777805 | ఉప్పల్, కార్ఖాన : 9182777209 | ఎడిటోరియల్, మెదక్ : 9182777126
బంజారాహిల్స్, E.C.I.L : 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | బి.ఎన్.రెడ్డి నగర్, సంగారెడ్డి : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఒడిశా నుంచి మహారాష్ట్రకు రైల్లో గంజాయి సరఫరా



విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ ఎస్ఎన్.జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్

- అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు.. గంజాయి స్వాధీనం
- పరారీలో ప్రధాన నిందితుడు
- వివరాలు వెల్లడించిన రైల్వే డీఎస్పీ జావెద్, ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్

మారేడ్‌పల్లి, డిసెంబర్ 28: ఒడిశాలోని కోరాపుట్ నుంచి మహారాష్ట్రకు రైల్లో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఓ అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్‌గౌడ్‌తో కలిసి రైల్వే డీఎస్పీ ఎస్ ఎన్.జావెద్ కేసు వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బందా జిల్లా, బరగావ్ గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్(28), దీపక్ కుమార్(22) మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో ఓ గదిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటూ.. ప్లాస్టిక్ బాటిల్స్ సేకరణ ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే మహారాష్ట్ర రత్నగిరి ప్రాంతానికి చెందిన మోహిత్ అనే వ్యక్తి గంజాయి అమ్మడం ద్వారా అధిక డబ్బులు సంపాదిస్తున్నాడని నిందితులు తెలుసుకొని ప్రధాన నిందితుడు అయిన మోహిత్‌ను కలిసి గంజాయిని రవాణా చేయడానికి అనుమతి కోసం అభ్యర్థించారు. ఇదే అదునుగా భావించిన మోహిత్ ఒడిశా నుంచి కళ్యాణ్ వరకు రైల్లో గంజాయిని తరలిస్తే.. రూ.1500 ఇస్తానని అరుణ్‌కుమార్, దీపక్‌లకు ఆశ చూపాడు. ఇందుకు వీరిద్దరూ అంగీకరించి.. ఈనెల 25వ తేదీన ప్రధాన నిందితుడు మోహిత్ పరారీలో ఉన్నాడు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఐ మజీద్, రైల్వే సిబ్బంది భవానిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైల్లో అక్రమ రవాణా..

ఈనెల 26వ తేదీన ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు జనరల్ కోచ్‌లలో నిందితులు అరుణ్‌కుమార్, దీపక్‌లు ఎండు గంజాయిని అక్రమంగా మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నారు. తనకు చిన్న చిన్న పనులు ఉన్నాయని, నేను మహారాష్ట్రలోని కల్యాణి ప్రాంతంలో మిమ్మల్ని కలుస్త